తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
02 మే 2026
పేజీలు : 8
Follow :

# కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఘనంగా మే డే వేడుకల నిర్వహణ





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్ లో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్.మానస తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల కృషిని కొనియాడుతూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఇండస్ట్రియల్ యజమానులకు, విద్యార్థులకు కలెక్టర్ షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి జానీ పాషా, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలక వర్గానికి ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**దేవరకొండ, మే 01(జనంసాక్షి)** దేవరకొండ మున్సిపల్ నూతన కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ మొయినొద్దీన్, ఇటీవల రెండవ సారి గెలుపొందిన నూతన కౌన్సిలర్ మహమ్మద్ రయీస్ లను శుక్రవారం పట్టణంలోని ఆభిదీన్ మస్జిద్లో స్థానిక ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి సభ్యులందరికి న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. పట్టణ ప్రజల అభిమానాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచెస్తూ,మున్సిపల్ అభివృద్ధికి బాధ్యతా యుతంగా పనిచేస్తామని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో ఫారూక్ మౌలానా,కామాల్ మౌలానా,ఇలియాస్ పటేల్, షబ్బీర్ ఆహేమద్,ముజీబ్,హమీద్,దస్తగిర్,న్యామత్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రిలో 'స్వాతి' శోభ!

## స్వాతి నక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, మే 1 (జనంసాక్షి)** నారసింహుని జన్మ నక్షత్రం, స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించారు ఆలయ అర్చకులు. 108 కలశాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. 108 కలశాలలోని జలాలతో పాటు పంచామృతం తో మెళితమైన సుగంధ ద్రవ్యలతో పంచసూక్త పఠనాలు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. అలాగే కొండక్రింద వైకుంఠ ద్వారం వద్ద నూతనంగా ప్రతిష్టించిన స్వామి వారి పాదాలకు పూజలు ప్రారంభించారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆలయ ఈఓ భవాని శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి. స్వామి వారి పాదాలకు పూజలు చేసి గిరి ప్రదక్షిణ ప్రారంభించారు.

స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు, స్థానికులు, ఆలయ అధికారులు కొండచుట్టు గిరిప్రదక్షిణ చేశారు. ఆలయ కొండ చుట్టూ అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. కోలాటాలు, భక్తి గీతాలాపనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, లక్ష్మీ నరసింహుడి నామస్మరణ చేస్తూ గిరిప్రదక్షిణ చేశారు. గిరి ప్రదక్షిణ చేసి లక్ష్మీ నర్సింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## సురేష్ రావు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ



**పెన్ పహాడ్ మే 01 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, సర్పంచ్ నన్నేపంగ కమలమ్మ సైదులు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన కీత నర్మదా రామకృష్ణ మొదటి విడుతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై పూర్తిచేసుకుని గృహప్రవేశము నిర్వహిస్తుండగా సర్పంచ్ తో కలిసి నూతన గృహాన్ని ప్రారంభించి మాట్లాడారు గత ప్రభుత్వం పదేండ్ల పరిపాలనలో **మిగతా 10లో**

# పసిబిడ్డల కోసం 'క్రెడిల్ బేబీ' సెంటర్

- మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ పై అవగాహనా
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉయ్యాల ఏర్పాటు
- తల్లిదండ్రులు వద్దనుకునే పిల్లల సంరక్షణ కోసం ఏరియా హాస్పిటల్ లో ఉయ్యాల ఏర్పాటు

**దేవరకొండ, మే 01 (జనంసాక్షి)** దేవరకొండ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం ఏరియా ఆసుపత్రిలో, స్థానిక బస్టాండ్ ఆవరణలో దత్తత సహాయ కేంద్రం ఏర్పాటు మరియూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ పి వెంకట్ రెడ్డి, డి సి పి యు అంజలి,సిడిపివో చంద్రకళ, ఆర్ టీ సి డిపో మేనేజర్ విజయ శ్రీ, ఆసుపత్రి సూపర్డెంట్ రవి ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మన ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈ దత్తత సహాయ కేంద్రం ఏర్పాటు అవగాహన ద్వారా హాస్పటల్ సిబ్బందికే కాకుండా ప్రజలందరికీ చట్టబద్ద దత్తతపై అవగాహన అనేది వస్తుందని ఎవరైనా దత్తత కావాలంటే మహిళా శిశు సంక్షేమ శాఖను సంప్రదించి చట్ట ప్రకారం దత్తత తీసుకోవచ్చు అలా కాకుండా చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకుంటే అటువంటి దత్తతకు చట్టబద్ధత ఉండదని అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి తెలియజేశారు. ఎవరైనా వారి పిల్లల సంరక్షణ చూసుకోలేని వాళ్ళు గాని పిల్లలు వద్దనుకున్నవారు,పిల్లలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా, వదిలివేయకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ దేవరకొండ వారికి అప్పగించి నట్టయితే ఆ పిల్లలకు రక్షణ సంరక్షణ అందిం చడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ విజయలక్ష్మి, డా.కృష్ణ, డా.మోతీలాల్, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.











## అడ్డగూడూరు మండల కేంద్రంలో

# ఘనంగా మేడే వేడుకలు

**అడ్డగూడూర్/మే 01(జనంసాక్షి)**
తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం వేడుకలను అడ్డగూడూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి కృష్ణ కార్మిక జెండాను ఎగరవేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మిక విభాగ అధ్యక్షుడు గజ్జెల్లి రవి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను సాధించిన చికాగో అమరవీరుల ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉంటే తమ హక్కులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి వనజ సైదులు, మాజీఎంపిటిసి పూలపల్లి జనార్ధన్ రెడ్డి, పయ్యావుల రమేష్, బాలెంల బాబురావు, దాసరి బాలరాజు,బోడ నరసింహ, చుక్క అంజయ్య, బోడ యాదగిరి, బుర్రు అనిల్,బోడ ఉత్తరయ్య , గూడెపు కొమరెల్లి, గ్రామపంచాయతీ మండల యూనియన్ అధ్యక్షుడు బాలెంల మల్లయ్య, హమాలి కార్మికులు, గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు , పలు కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**సూర్యాపేట (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు.మే డే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డలో గల విద్యుత్ కార్యాలయం వద్ద ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో వారు పాల్గొని జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.జిల్లా కేంద్రంలో నిర్మించనున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అనుబంధ సంఘాలకు ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఏఐటియుసికి కూడా కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.షఫి వుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, రాపర్తి శ్రీను, నాయకులు చింత మల్ల రమేష్,అబ్దుల్ రహీం, వీరన్న నాయక్, బైరు వెంకన్న, పోలగాని బాలు గౌడ్, బండారు వెంకన్న, అన్నమయ్య రాము,నరేందర్ నాయుడు, కోడి శివ, పంతంగి దశరథ,చొక్కయ్య, సంఘ నాయకులు దశరథ రెడ్డి, బూర్గుల వెంకన్న, వీరమల్లు, రాము తదితరులు పాల్గొన్నారు.



# నేనావత్ సేవ్యమృతి బాధాకరం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుకేతావత్ భీల్యానాయక్

**చందంపేట మే 01 (జనంసాక్షి)**
చందంపేట మండలం లోని కట్రావత్ తండా గ్రామం కు చెందిన సినియర్ నాయకుడు నేనావత్ సేవ్యా నాయక్ మృతి చాలా బాధాకరం అని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు . అనంతరం సేవ్యా నాయక్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట స్థానిక సర్పంచ్ కట్రావత్ హరిలాల్ నాయక్ , జైపాల్, మూడవత్ హరిలాల్,కట్రావత్ శ్రీను , శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.







## తుంగతుర్తి లో ఘనంగా మే డే ఉత్సవాలు

**తుంగతుర్తి మే 1(జనం సాక్షి)**
ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాలు బిఆర్ఎస్ కే వి ఏఐటియుసి, సిఐటియు, ఐ ఎన్ టి యు సి, మిల్లు హమాలీ కార్మిక సంఘం, భువన కార్మిక నిర్మాణ సంఘం, మార్కెట్, సెంట్రింగ్, ఆటో చిరు వ్యాపారుల సంఘాల ఆధ్వర్యంలో మే డే జండాలను ఎగరవేశారు అంతకుముందు మెయిన్ రోడ్ పై ర్యాలీగా నిర్వహించి కార్మిక అనుకూల నినాదాలు చేస్తూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకంకండి, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి అంటూ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మిక, కర్షక, శ్రామిక రెక్కల కష్టం వెలకట్టలేనిదని అన్నారు. కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడం కోసం ఐక్యమత్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు, అసంఘటిత కార్మికుల భద్రతలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ లేబర్ కోడ్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు బలోపేతం చేసుకుని హక్కుల సాధనకై పాటుపడాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ బడా శక్తులకు తొత్తుగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనబడుతుందన్నారు, కార్మిక హక్కుల సాధన కోసం సమాన పనికి సమాన వేతనం అసంఘటిత కార్మికుల కు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, శ్రమతో దేశ ప్రగతికి బాటలు వేస్తున్న కార్మిక కర్షక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, బిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షులు గౌడ చర్ల సత్యనారాయణ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, గుగులోతు రాజా రామ్ సిపిఐ మండల కార్యదర్శి, పాల్వాయి పున్నయ్య ,తో పాటు వివిధ యూనియన్ల అధ్యక్షులు బొంకురి ఎల్లయ్య, ఎస్ కే నజీర్, మల్లెపాక లక్ష్మయ్య, లింగమల్లు, నరసయ్య, జలంధర్, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

### అధిక రసాయన ఎరువులు

# వాడితే అనర్థమే

## శాస్త్రవేత్తల హెచ్చరిక

**తుంగతుర్తి మే 1(జనంసాక్షి)**
రైతులు పరిమితికి మించి రసాయన ఎరువులు వాడితే పంటల దిగుబడి పై ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు సుకుమార్, శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో రైతు వేదిక క్లస్టర్ లో రసాయన ఎరువుల వినియోగం వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువులు, యూరియా అధిక మొత్తంలో వినియోగించడం వల్ల భూములు నిస్సారమవుతున్నాయని అన్నారు, ప్రతి రైతు తప్పనిసరిగా నేల స్వభావం భూసారాన్ని బట్టి ఎరువులు వాడాలని అన్నారు కానీ రైతులు దీనికి విరుద్ధంగా ఒకే రకమైన ఎరువులు వాడుతున్నారని అన్నారు, ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సాగు మెలకువలపై అవగాహన కల్పించారు, రసాయన బంధువుల పిచికారితో ప్రాణాపాయం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాల విశిష్టత సేంద్రియ సాగు వ్యవసాయం ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని సాగునీటిని పొదుపుగా వినియోగిస్తూ ముందస్తు ప్రణాళికలతో సాగు చేయాలని సూచించారు, ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణాధికారి జోష్ణ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుక

**వలిగొండ, మే 1 (జనంసాక్షి )**
మండల కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మత్స్య గిరి లక్ష్మీ నరసింహ స్వామి కార్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పబ్బు నాని, అధ్యక్షుడు దొడ్డు భాస్కర్, యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# డిగ్రీ పట్టాలు పట్టిన చేతులలో నేడు పలుగు.. పారా

## ఉన్నత చదువులు చదివి కార్మికులుగా రాణిస్తున్న రోళ్లకల్ యువత



**పి.ఏ.పల్లి,మే 01(జనంసాక్షి) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించు కొని నల్లగొండ జిల్లా గుడిపల్లి మండలం రోళ్లకల్ గ్రామంలోని భవన నిర్మాణ మరియు దొండ పందిరి నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సివస్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ యువ నాయకులు గోలి గిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉన్నత చదువులు చదివి నిరుద్యోగాన్ని కూకటి వేళ్ళతో పెకిలిస్తూ వ్యవసాయం అనే సాయంతో రైతులకు చేదోడు వాదోడుగా దొండ పందిరి నిర్మాణాలను చేపడుతున్నారు.చదువుకొని నిరుద్యోగులుగా ఉండకుండా తమ యొక్క శ్రమ శక్తితో కర్షక కార్మికులుగా రాణిస్తున్న రోళ్లకల్ యువతను గోలి గిరి అభినందించారు.గత కొన్నేళ్ల నుంచి మన రాష్ట్రమే కాదు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్న దొండసాగుకు ఉమ్మడి పి.ఏ.పల్లి మండలం పెట్టింది పేరు,కానీ నేడు ఇతర జిల్లాలలో పంట విస్తరణకు రోళ్లకల్ యువత బాగా శ్రమిస్తున్నారు. వారి శ్రమను గుర్తించిన గోలి గిరి అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 50 మంది కార్మికులకు డ్రెస్ కోడ్ పంపిణీ చేశారు.అనంతరం మేడే యొక్క అవశ్యకతను వివరిస్తూ కార్మికులందరూ ఐకమత్యంతో తమ యొక్క హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు.శ్రమ శక్తి దోపిడి వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రతి కార్మికుడు తన యొక్క వృత్తి నైపుణ్యాన్ని పాటిస్తూ మరిన్ని అవకాశాలను చేజిక్కించు కోవాలన్నారు. మే నెలలో భానుడు భగభగ మండు తుండడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్మికులు ప్రమాదవశత్తు ప్రమాదానికి గురి అయితే వారికి తనవంతుగా ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారేపల్లి రమేష్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పచ్చిపాల అంజయ్య,గణపురం రఘు,దొండ పందిరి నిర్మాణ సంఘం అధ్యక్షులు పచ్చిపాల నరసింహ,మెరుగు యాదగిరి,ఏడుపుల కొండలు,మారేపల్లి జయేందర్,నారాయణదాసు శంకర్ మరియు ఇతర కార్మికులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చామలేడులో ఘనంగా మే డే వేడుకలు

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**గుర్రంపోడు, మే 1, (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. చామలేడు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గుండెబోయిన శారదా కిరణ్, మండల కన్వీనర్ పగిడిమర్రి సర్వయ్య హాజరై కార్మిక జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సిలివేరు రమేష్, కోమటి మల్లయ్య, సిలివేరు శేఖర్, పగిడిమర్రి యల్లయ్య, పగిడిమర్రి నర్సింహ, పగిడిమర్రి యాదయ్య, సిలివేరు నర్సింహ, సిలివేరు వెంకటయ్య, పగిడిమర్రి శంకరయ్య,ఇతర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కార్మిక హక్కుల రక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**చండూరు, మే 01 (జనంసాక్షి)** కార్మిక హక్కుల రక్షణ కోసం మే డే స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. మే డే వేడుకల సందర్భంగా శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని గుండ్రపల్లి చౌరస్తా వద్ద గల అమరజీవి కామ్రేడ్ మందడి నరసింహారెడ్డి స్మారక స్తూపం వద్ద ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ.. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో వెట్టిచాకిరి, బానిసత్వం నుంచి విముక్తి కోసం, 8 గంటల పని దినం అమలు కోసం కార్మికులు జరిపిన వీరోచిత పోరాటాన్ని గుర్తు చేశారు. నాడు ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో వేలాది మంది కార్మికులు అమరులయ్యారు. వారి రక్తంతో తడిసిన చొక్కాయే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గానికి స్ఫూర్తినిచ్చే ఎర్రజెండాగా మారింది" అని ఆయన పేర్కొన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కులను కాలరాసే ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరోసారి పోరాట పథం పట్టాలని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేష్ మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు తిప్పర్తి రాములు మండల కార్యవర్గ సభ్యులు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల త్యాగమే సమాజ ప్రగతికి పునాది

## ఐ.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, మే 1 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ ఐ.ఎన్.టి.యు.సి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు నాయకులు కార్మిక సంఘాలతో కలిసి ఐ.ఎన్.టి.యు.సి జెండాను ఆవిష్కరించారు. మేడే సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కన్నీటి చుక్కలే నాగరికత చరిత్రకు సిరా అని అభివర్ణించారు. కార్మికులే నూతన చరిత్ర రచయితలు అని పేర్కొన్నారు. శ్రమజీవుల కన్నీళ్లే అభివృద్ధి చరిత్రకు ఆధారమని తెలిపారు. కార్మికుల త్యాగమే సమాజ ప్రగతికి పునాది అని చెప్పుకొచ్చారు. శ్రమజీవుల శ్రమే నాగరికత నిర్మాణానికి మూలమని, కార్మికుల జీవితమే అభివృద్ధి చరిత్రకు సాక్ష్యమని వ్యాఖ్యానించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవస్థలన్నీ నిర్వీరం చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సిగ్గుచేటు అన్నారు. కేంద్రంలోని మోడీ తప్పుడు విధానాలతో రైతుకార్మిక సంఘాలు రద్దు చేయడం దారుణం అన్నారు. భవిష్యత్తులో మోడీకి పరాభం తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎలిమినేటి సాయి, నజీర్ మౌలానా, సురేందర్ రెడ్డి, దుర్గి వెంకన్న, నారోజు సైదాచారి, ఎండి మక్బూల్, పెద్దిశెట్టి సుధాకర్, కేసాని రాజు, కడమంచి ఆంజనేయులు, యూనుస్, సంజీవ, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆల్ మోటర్ ఫీల్డ్ మెకానికల్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా ఆయన మోటార్, ఆటో, ట్రాక్టర్ కార్మిక నాయకులతో కలిసి ఐ.ఎన్.టి.యు.సి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికుల కృషిని అభినందిస్తూ కార్మికులే ప్రపంచానికి వెన్నెముక అన్నారు. కార్మికుల హక్కులను సాధించే దిశగా సంఘటితం కావాలని పలువురు కార్మిక యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. వారివెంట కార్మిక సంఘాల నేతలు, యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ పార్టీలలో ఉన్న కార్మిక నాయకులు తదితరులు ఉన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# మేడే స్ఫూర్తితో కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**సంస్థాన్ నారాయణపురం మే 1(జనంసాక్షి):** మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య గారు కార్మికులకు పిలుపునిచ్చారు మే డే సందర్భంగా నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలలో ఏఐటియుసి మరియు సిపిఐ నాయకులతో కలిసి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో సిపిఐ ఏఐటియుసి జెండాలను ఎగరవేసి నారాయణపురం మండల కేంద్రంలోని అమరజీవి కామ్రేడ్ పల్లె లక్ష్మారెడ్డి గారి స్మారక స్తూపం వద్ద ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం 1886 వ సంవత్సరం అమెరికాలోని చికాగో నగర వీధుల్లో కార్మికులు చిందించిన రక్తం లో నుంచి ఎత్తిన ఎర్రజెండానే మేడే దినోత్సవం గా జరుపుకుంటాం ఆ పోరాట ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు కార్మికులతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఆయన అన్నారు కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు అమలు జరిగితే పని గంటలు పెరుగుతాయని, జీతాల పెంపు యాజమాన్యం దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుందని, ఉద్యోగ భద్రత ఉండదన్నారు అందుకే కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు మే డే స్ఫూర్తితో ప్రతిన భూని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేడే ఉత్సవాలలో పాల్గొన్న వారు సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ , సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు సుర్వి నరసింహ మంచాల జంగయ్య ఏఐటియుసి మండల అధ్యక్షులు దుబ్బాక సంజీవ పల్లె లక్ష్మారెడ్డి గారి కుమారులు పల్లె గోపాల్ రెడ్డి, పల్లె సీతా రామ్ రెడ్డి ,రైతు సంఘం నాయకులు నల్లవెల్లి ముత్యాలు ,




బైకని రాజు , ఎర్రోళ్ల లింగయ్య , శిఖల మెట్ల రమేష్ కొప్పు సుధాకర్ ,గుండు నరసింహ , రావుల ప్రశాంత్ , మన్నే భీమారెడ్డి పందుల యాదగిరి దుబ్బాక కిషన్ , వీరమల్ల కార్తీక్ ,కొర్ర శంకర్ ,గడ్డం యాదగిరి , బద్దుల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



చింతలపాలెం(జనంసాక్షి)
ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలను సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం(సోమిరెడ్డి వెంకటరెడ్డి భవన్)వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సృజన ఆవిష్క రించారు. అనంతరం సృజన మాట్లాడు తూ,ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మిక కర్షక సోదరులందరి కీ మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను,హక్కులను కాలరాస్తూ, కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకు రావాలని చేస్తున్న ప్రయత్నాలను విరమించుకో వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరంతరం శ్రామికుల పక్షాన వారి హక్కుల కోసం సిపిఐ ఆధ్వర్యం లో సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు కొనసాగిస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు చిత్తలూరి వీరబాబు,వీరంరెడ్డి జ్యోతి వీరారెడ్డి,సిపిఐ మండల నాయకులు అబ్దుల్ భాషా,భీమిశెట్టి పద్మ,తాళ్లూరీ సత్యనారాయణ, భీమిశెట్టి సత్యం,షేక్ జియాలుద్దీన్,దొంగల అంకరాజు,తోకల సైదులు,మైబు,శాగంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తల కొండారెడ్డి,చింతిరాల నాగేశ్వరరా వు,చింతిరాల రామారావు,చిలక యేసు ,సాయి,వెంకటేశ్వర్ రెడ్డి,ధనుంజయ రెడ్డి,మామిడి ఎల్లయ్య,గురవయ్య, మహమ్మద్ జానీ, అబ్దుల్, నాగిరెడ్డి, జానిమియ, హుస్సేన్,దస్తగిరి,గోపి తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు, బాలల భద్రతపై 'భరోసా' అవగాహన

బూర్గంపహాడ్ మే 0 1 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- జిల్లాలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళలు, బాలల భద్రతపై భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి, భజన మందిరం, కొత్తగూడెంలోని శ్రీరామాంజనేయ కాలనీల్లో ఏర్పాటు చేసిన ఈ సదస్సులకు సుమారు 120 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా భరోసా బృందం సభ్యులు లింగ సమానత్వం, బాల్య వివాహాల నిరోధం, సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేశారు. వేధింపులకు గురైతే భయపడకుండా 100, 112, 1098 వంటి హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. బాధితులకు భరోసా సెంటర్ ద్వారా లభించే న్యాయ, వైద్య, మానసిక సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సపోర్ట్ ఆఫీసర్ శిరీష, ప్రతినిధులు అంబికా, రమాదేవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.




మోత్కూరు విద్యార్థుల క్రమశిక్షణకు ప్రశంసలు

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## పల్లెర్ల వెంకన్న గుప్తా

**మోత్కూరు మే 1 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో విద్యార్థుల ప్రతిభకు ఘన సన్మానం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 500 మార్కులకు పైగా సాధించిన 21 మంది విద్యార్థులను మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా ఆధ్వర్యంలో శాలువాలతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న గుప్తా మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. లక్ష్యసాధనలో పట్టుదల, కృషి ఎంతో ముఖ్యమని, ఈ విజయాన్ని మరింత ఉన్నత విజయాలకు పునాది చేసుకోవాలని అన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం వల్లే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద్ రాయుడు మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. పాఠశాల చైర్మన్ దబ్బేటి శైలజ కూడా విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## పులిచింతల జల విద్యుత్ కేంద్రం దగ్గర ఘనంగా కార్మిక దినోత్సవం

**చింతలపాలెం(జనంసాక్షి)**



మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పులిచింతల జల విద్యుత్ కేంద్రం దగ్గర పులిచింతల హైడ్రో ఎలక్ట్రికల్ స్కీమ్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జేపీఏలు రాఘవు లు,శ్రీనివాస్, నగేష్, రామయ్య, బాలిరెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు కాంట్రాక్టు కార్మికులు కూడా ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు.

## ఘనంగా మే డే వేడుకలు

## - సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ




**పి.ఏ.పల్లి మే 01(జనంసాక్షి )**
మే డే సందర్భంగా పి.ఏ.పల్లి,గుడిపల్లి మండలాల్లో మే డే వేడుకలను కార్మిక కర్శకులు ఘనంగా నిర్వహించుకున్నారు. పి.ఏ.పల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కుంభం జయరాములు గౌడ్ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం,శ్రామిక శక్తి త్యాగాలను స్మరిస్తూ 8 గంటల పని దినం కోసం చేసిన పోరాటం ఫలితంగా ఈ మే డే ను జరుపుకుంటారని వారు కార్మికులకు తెలియజేప్పారు.కార్మికుల కష్టానికి గుర్తింపు,కనీస వేతనం,మెరుగైన పని పరిస్థితుల కొరకు కార్మికులు ఆయా కంపెనీలను డిమాండ్ చేయాలని ఆయన అన్నారు.కార్మికుల 18 గంటల పనికి వ్యతిరేకంగా 8 గంటల పని డిమాండ్ కోసం చేసిన పోరాటమే ఈ మేడే అని అన్నారు.కార్మికుల ఐక్యతను మరియు శక్తిని చాటి చెప్పే రోజుగా ఈ మేడే నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శి నూనె కాంతారావు,గుడిపల్లి మండలం సెక్రెటరీ యాద ఆంజనేయులు,బొల్లిగొర్ల కొండల్, కృష్ణారెడ్డి, గోవింద్ వెంకన్న,రాంబాబు,కృష్ణ,శక్రు నాయక్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్పూర్తితో కార్మికులు ఉద్యమించాలి

## సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్

## నాలుగు లేబర్ కోర్డులు రద్దు చేయాలి

**అడ్డగూడూర్/మే 01(జనంసాక్షి)**



అడ్డగుడూర్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు రోడ్ల మీదకు వచ్చి తమ హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న తరుణంలో అప్పటినుండి ప్రభుత్వం కార్మికుల పైన కాల్పులు జరిపి వేలాదిమంది కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డ ఎర్ర జెండగా మరి అప్పటి నుంచి కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ మెస్త్రీ సంఘం మండల అధ్యక్షులు గజ్జెలి కృష్ణ,గ్రామ పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు బాలెంల మల్లయ్య,గౌరవ అధ్యక్షులు గజ్జెలి రవి,హమాలి సంఘం మండల అధ్యక్షులు చిన్నం మహంకాళి ,బోడ నర్సింహ,బోడ పాండు, చుక్క అంజయ్య,పనికేర సత్తయ్య,బాలెంల యాదగిరి,బోడ ఉత్తరయ్య,గుడెపు కోమరెల్లి,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలి :మార్కెట్ చైర్మన్

**వలిగొండ, మే 1 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వలిగొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ అన్నారు. మండలంలోని సంగెం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, ఎమ్మార్వో దశరథ కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మామిడి నరేందర్ రెడ్డి, మల్లేశం, వెంకటేశం, మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, నరసింహ, జక్కుల జగన్, మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల్



నరసింహ,ఉండాడి వెంకటేశం, ఐకెపి సెంటర్లు నిర్వాహకులు ఐకెపి - ఎ అధ్యక్షురాలు పసుకూరి రేణుక ,కార్యదర్శి పసుకూరి లింగమ్మ ,కోశాధికారి కొమిరె శ్రీలత, ఇన్చార్జి పాలెం ధనమ్మ, విబికె శీలం పెంటయ్య, ఐకెపి - ఎఎ అధ్యక్షురాలు పగిళ్ల భార్గవి ,కార్యదర్శి జోగిపాటి సరిత, ఇంచార్జి గంగాపురం అన్నపూర్ణ, కోశాధికారి పబ్బతి నీరజ, కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఆర్థిక చేయూత

**చింతలపాలెం (జనంసాక్షి)**



చింతలపాలెం మండలం, దొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతిలో అత్యధిక మార్కులు 561 మార్కులు సాధించిన భవానికి దొండపాడు గ్రామ ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గత సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 547 మార్కులు కన్నా ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు జనవరి 26 నందు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని విద్యార్థు లకు తెలియజేయడం జరిగింది.ఆవి ధంగా ఈ సంవత్సరం భవాని అనే విద్యార్థినికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,వార్డు మెంబర్ నన్నెపంగు శేఖర్,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# రూరల్ మండలంలో ఘనంగా మేడే వేడుకలు

- వరంగల్ క్రాస్ రోడ్డులో జెండాను ఆవిష్కరించిన సిపిఐ జాతీయ నాయకుడు నారాయణ
- ఎర్రజెండాల రెపరెపల నడుమ భారీ బైక్ ర్యాలీ

**ఖమ్మం రూరల్, మే 01(జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ 141 వ (అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం) మే డే సందర్భంగా శుక్రవారం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. ఇక్కడి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా తొలుత 28వ వార్డులోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల దండి భాస్కర్ సర్కిల్ పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకుడు కే. నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చికాగో నగరంలో కార్మికుల పోరాటాలకు చిహ్నంగా ఎర్రజెండా అవతరించిందని, అప్పటి నుంచి నేటి వరకు కార్మిక హక్కుల కోసం ఇది ప్రేరణగా నిలుస్తోందన్నారు. మే డే కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో ప్రారంభమైన ర్యాలీ శ్రీరామ్నగర్, మారుతీనగర్, ఆదిత్యనగర్, ఎదులాపురం మీదుగా సత్యనారాయణపురం చేరుకుని, అక్కడి నుంచి ఇందిరమ్మ కాలనీ మీదుగా చిన్న తండా వద్ద ముగిసింది. చిన్న తండాలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే పలు కూడలిలో ఏర్పాటు చేసిన జండాలను పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బానోతు రామ్ కోటి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి



శేషగిరి, కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ,28, 29, 30, 32, 25 డివిజన్ల సిపిఐ సెక్రటరీలు వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాల రాజు, నాగరాజు, మున్సిపాలిటీ నాయకులు, ఏఐవైఎఫ్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ గా ఆళ్ల శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం రూరల్,మే 01( జనంసాక్షి)** ఏదులాపురం మున్సిపాలిటీకమిషనర్ గా ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీపై నియమితులైన ఆయన మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు బానోతు దివ్య,ఫుల్ చంద్ లు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు కూడా కొత్త కమిషనర్ ను అభినందిస్తూ స్వాగతం పలికారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ సహజం

### గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**పి.ఏ.పల్లి, మే 01(జనంసాక్షి):** గుడిపల్లి మండల పరిధిలోని భీమనపల్లి అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణమ్మ,మాదాపురం అంగన్వాడి టీచర్ బుచ్చమ్మల పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా అంగన్వాడీలో వృత్తినే దైవంగా భావిస్తూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ అందరి మన్ననలు పొంది నేడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి పదవీ విరమణ సన్మానోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ యెల్గురి వల్లపు రెడ్డి,గణపురం మాజీ సర్పంచ్ తోటకూరి పరమేష్ యాదవ్,గుడిపల్లి ఉపసర్పంచ్ అర్వపల్లి శీను,అంగన్వాడీ సీడీపీఓ, సూపెర్వైజర్స్,మండల అంగన్వాడీ టీచర్స్,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ పంచాయితీ కార్యదర్శి సురేష్

**అన్నపురెడ్డిపల్లి మే 1 (జనంసాక్షి)** కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మండల పరిధిలోని నర్సాపురం (రాజపురం)గ్రామ పంచాయతీలో ఉపాధి కూలీలకు పని ప్రదేశానికి పంచాయితీ కార్యదర్శి సురేష్ వెళ్ళి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనికి ఎక్కువ సంఖ్యలో హాజరు అయి వారి పనిదినాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధి కూలీలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన తగిన జాగ్రత్తలు పాటించాలని పని ప్రదేశంలో నీడ కోసం టెంట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అదేవిధంగా మంచినీటి సౌకర్యం,ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. ఉపాధి కార్డ్ వున్న ప్రతి ఒక్కరు ఈ పనికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్టీ పర్పస్ వర్కర్లు కన్నయ్య,సీతారాములు,వెంకట కృష్ణ,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## శ్రమశక్తి పురస్కారం అందుకున్న యారం పిచ్చి రెడ్డి



**బూర్గంపహాడ్ మే 0 1 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యులు, రాష్ట్ర కార్మిక నాయకులు ఐ టి సి పి ఎస్ పి డి అనుబంధ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ మే డే సందర్భంగా అత్యున్నత ప్రతిష్టాత్మకమైన "శ్రమశక్తి పురస్కారం" ను కార్మిక శాఖ మంత్రి గెడ్డం వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా అందుకున్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాజీలేని పోరాటం చేస్తూ, నిత్యం కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు గాను ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యారం పిచ్చి రెడ్డి మాట్లాడుతూ ఈరోజు నా జీవితంలో అత్యంత గొప్ప క్షణమని, కార్మికుల ప్రతి శ్రమకు గుర్తింపుగా 'శ్రమ శక్తి అవార్డు' నాకు లభించిందని నేను భావిస్తున్నానన్నారు. ఈ అవార్డు నాది మాత్రమే కాదు ? ఇది మన అందరిది మీ అందరి సహాయ సహకారంతోనే నాకు ఈ గొప్ప గుర్తింపు సాధ్యమైందని భావిస్తున్నానన్నారు. కార్మిక నాయకుడిగా నేను మీతో పని చేస్తూ, మీ శ్రమను గమనిస్తూ, మీ ఆకాంక్షలకు సహాయం చేస్తూ యాజమాన్యంతో పోరాడుతున్నానన్నారు. భవిష్యత్తులో కార్మిక శ్రేయస్సు కోసం ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతూనే ఉంటానని అన్నారు. ఈ పురస్కారాన్ని నన్ను ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక వర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు.




## టి యు సి ఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**ఖమ్మం రూరల్, మే 01(జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలం ఏం.వెంకటాయా పాలెం గ్రామం లో టి యు సి ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మేడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం టియుసిఐ జిల్లా నాయకులు గోసు పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శీలం లెనిన్ మేడే జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గోసు పుల్లయ్య మాట్లాడుతూ 1886లో చీకాగో నగరంలో కార్మికులు తమకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని వేతనాలు కూడా పెంచాలని పని ప్రదేశంలో మెరుగైన వసతులు కల్పించి తదితర న్యాయపరమైన డిమాండ్లకై పోరాడి ఆరుగురు కార్మికులు అమరులు అయ్యారని తెలిపారు. వారి పోరాటం ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందని అన్నారు. కానీ ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి పది నుంచి పన్నెండు గంటలకు పని విధానం అమలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు రెంటాల యాదగిరి,కందుల వెంకటేశ్వర్లు, గుమ్మడి.వీరబాబు, రెంటాల.శ్రీను,కందుల వీర స్వామి,అవిరేని వెంకన్న,తోకల లింగయ్య,మద్దెల రాంబాబు, ముత్యాల నాగరాజు,తోకల వెంకన్న,కుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా ఆయన కార్మిక ఏఐటియుటీసి జెండాను ఆవిష్కరించారు. వారివెంట సిపిఐ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, సిఈఓ పల్లా తిరుపతిరెడ్డి, తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ సంఘాల కార్మిక నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

## దమ్మపేటలో ఘనంగా మే డే వేడుకలు

**దమ్మపేట మే1 (జనంసాక్షి):** దమ్మపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) అనుబంధ సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంత నేతృత్వం లో భారత్ ఆటో యూనియన్, పంచాయతీ కార్మికులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు శివకృష్ణ మాట్లాడుతూ. ప్రపంచ కార్మికుల పని దినాన్ని 8 గంటలకు కుదించి,హక్కులను కాపాడిన ఏకైక సంఘం ఏఐటియుసి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ మణికంత, తంగళ్ళమూడి శివకృష్ణ,రాపోలు శ్రీమన్నారాయణ,దొంగ లక్ష్మీనారాయణ,యార్లగడ్డ ఈశ్వరరావు ఇతర నాయకులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హింస నిరోధంలో స్థానిక నాయకత్వం పాత్ర కీలకం







**ఖమ్మం రూరల్,మే 01 (జనంసాక్షి ):** హింస నిరోధంలో స్థానిక నాయకత్వం పాత్ర చాలా కీలకమని ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ శివనాదుల శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఖమ్మం రూరల్ మండల పరిషత్ కార్యాలయం నందు సర్పంచులు, ఉప సర్పంచులు, స్థానిక నాయకులకు "సామాజిక నాయకత్వం, స్థానిక ప్రభావశీలు హింస నిరోధంలో నాయకుల పాత్ర" అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో హింస అనేది అందరి జీవితాలను దెబ్బ తీస్తోందన్నారు. సమాజాన్ని మార్చడానికి, సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. గ్రామాలలో, కాలనీలలో హింస నిరోధానికి స్థానిక న్యాయకత్వం ముందంజలో నిలబడాలన్నారు. వారు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి మహిళలు, పిల్లల హక్కుల గురించి చెప్పాలన్నారు. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, బానిసత్వ కార్మికుల సమస్యలపై ఎన్‌జీఓలు, స్థానికులు కలిసి పోరాడాలని, గ్రామ ప్రథమ పౌరులుగా హింసను తిరస్కరించి ముందుకు సాగలన్నారు. సమాజంలో ఐక్యత సృష్టించాలి? గ్రామ సభలు, సమావేశాలలో చర్చలు నిర్వహించి తెలియజేయాలి. డయల్ 100, సైబర్ నేరాల కోసం 1930 లాంటి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ జ్యోతి, ఏ హెచ్ టి యు భాస్కర్, ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ కానిస్టేబుల్ రుక్మిణి, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు భరోసా

○హింస నివారణలో నాయకులు భాగస్వాములు కావాలి

○ ఖమ్మం భరోసా కేంద్రం కోఆర్డినేటర్ రాజకుమారి





**రఘునాథపాలెం, (జనంసాక్షి) :** సమాజంలో హింసను అరికట్టడంలోనూ, బాధితులకు అండగా నిలవడంలోనూ స్థానిక నాయకులు క్రియాశీల పాత్ర పోషించాలని భరోసా కేంద్రం కోఆర్డినేటర్ రాజకుమారి పిలుపునిచ్చారు. రఘునాథపాలెం గ్రామ పంచాయతీ, ఎంఆర్ఓ కార్యాలయం మరియు ఖమ్మం మున్సిపాలిటీ కార్యాలయాల్లో గురువారం మహిళా సాధికారత, పోష్ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**బాధితులకు వెన్నుదన్నుగా నిలవాలి**

ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ప్రజలకు చేరువగా ఉండే నాయకులు చొరవ తీసుకుంటే హింస రహిత సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా మహిళలపై హింస జరిగినప్పుడు బాధితులకు సామాజిక మద్దతు ఇవ్వడం, వారిలో ధైర్యం నింపడం ముఖ్యం అన్నారు. ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారానే శాంతియుత మార్పు వస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.

**వేధింపులు సహించవద్దు**

పనిచేసే చోట మహిళలకు భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన 'పోష్' చట్టం గురించి ఆమె వివరించారు. కార్యాలయాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చట్టపరమైన రక్షణలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో కార్మికుల అవగాహన సదస్సు



**మణుగూరు, మే 1 (జనంసాక్షి):** కార్మికులకు రోజుకి 8 గంటల పని చేయించాలని కార్మికుడి శ్రమను దోచుకోవద్దని మణుగూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి కంబపు సూరిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మణుగూరు పట్టణంలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మికుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు...కార్మిక హక్కుల కోసం పోరాడి న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడం కార్మికులకు అవసరమని అన్నారు. కార్మికుల శ్రమకు తగిన కనీస వేతనాలు కోసం పోరాడి సాధించుకోవాలన్నారు, న్యాయం జరగకపోతే కోర్టును సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వీర మధుసూదన్, అంకం సర్వేశ్వరరావు ,నిమ్మనుగోటి సావిత్రి , కందిమల్ల నరసింహారావు, కుర్మా విజయ్ , వెంకటరత్నం, రామ్ మోహన్ రావు, పోశం భాస్కర్, నాగార్జున రెడ్డి , వాసవి, వాగబోయిన రమేష్, కోర్టు సిబ్బంది రవీందర్, వెంకటేశ్వర్లు , కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులు ఐక్యతే మే డే

**అన్నపురెడ్డిపల్లి మే 1 (జనంసాక్షి)**

శ్రామికలు కష్టాన్ని దోచుకుంటు సమాన పనికి సమానం వేతనం ఇవ్వకుండా వారి హక్కులును కాలరస్తుంటే 8 గంటలు పని దినంగా ఉండాలని ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు కదిలి 8 గంటల పని దినాన్ని సాధించుకొని కార్మికులుకు ఒక రోజు ఉంది అంటు మే డే వేడుకలను మండల పరిధిలోని రాజపురం గ్రామంలో సీఐటీయు మండల నాయకులు జంగిలి వెంకటరత్నం ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తాపీ యూనియన్ మండల అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ, అప్పయ్య, కన్నయ్య, వెంకటేశ్వరావు,మైబూ,రామారావు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి పుట్టినరోజు వేడుకలు

**కల్లూరు మే 01(జనంసాక్షి)**

ప్రజా సేవకుడు, ప్రజల మనిషి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు పుట్టినరోజు వేడుకలను అభిమానుల ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు లో ఏర్పాటు చేసిన పసుమర్తి చందర్రావు జన్మదిన వేడుకలకార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొని అభిమానులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ కార్మికులకు బిర్యానీ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, దాసరి సుధారాణి, కల్లూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కుసునూరు బాల నాగేశ్వరరావు, కుంచాల గురవయ్య, కనకపూడి జయరాజు,గుండ్ల రవీంద్ర, దోసపాటి శ్రీనివాసరావు, జంగం నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, తోట సుబ్బారావు, అర్వేపల్లి కృష్ణ కిషోర్, పొన్నూరు వెంకటేశ్వరరావు, తిరపతి బిక్షం, ధరావత్ రవికుమార్, బొల్లం ఉపేందర్, బయర్ల కాంతారావు,బొడ్డు తిరుపతిరావు, గుమ్మడిదల ప్రవీణ్, కంచపోగు ఉపేంద్ర, కొత్తపల్లి వీరేంద్ర మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో

# 141వ మేడే వేడుకలు

మణుగూరు మే 1 (జనంసాక్షి):

శ్రామికుడి చెమట చుక్క నేల రాలాల్సిందే కానీ శ్రమకు తగ్గ వేతనం మాత్రం కాగితాలకే పరిమితం అవుతుందని సిపిఐ నాయకులు పుల్లారెడ్డి,.అన్నారు. శుక్రవారం మణుగూరు బొగ్గు ముఠా భవనం వద్ద జెండా ఆవిష్కరించి141 వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శ్రమకు తగ్గ వేతనం.. పనిలో భద్రత వ్యవసాయంలో గౌరవం.. వేతనంలో న్యాయం జరగాలి ఇది అమలయితేనే మేడేకు అర్థం ఉంటుంది. లేదంటే అది కూడా శ్రామిక కుడి చెమట లాగే ఎండలో ఆవిరైపోతుందన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభా తగ్గుతున్న పని అందులోనూ కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ కార్మికుడు పొట్ట కొడుతున్నారు. యాజమాన్యం చెల్లించేది ఒకటి కార్మికుడికి ఇచ్చేది మరొకటి దీంతోపాటు వైద్యం భీమా లాంటివి కార్మికులకు చెల్లించకపోవడం వల్ల ఆర్థికంగా ఆరోగ్యంగా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికుడు కర్షకుడు ఎప్పుడు పని వాళ్ళ గానే ఉండటం వల్ల మేడే కేవలం ఒక తేదీ గానీ మిగిలిపోతుంది అన్నారుమణుగూరు పట్టణంలో మేడే సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కట్టిన కూలికి సొంత ఇల్లు ఉండదు. పంట పండించిన రైతు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నారు. కార్ఖానాలో పనిచేసే కార్మికుడికి రెండు పూటలు భోజనం ఉండదు ఎనిమిది గంటల పని ఎటు పోయింది ఓటీలను లూటీ చేస్తున్నారు పండగ పూట పని చేయిస్తున్నారు. కార్మికుడికి కష్టం తప్ప ఇష్టాలు కోల్పోతున్నారు. కార్మికులకు గౌరవం ఇచ్చిన రోజే నిజమైన మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పుల్లారెడ్డి,. పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు, బొగ్గు ముఠా సభ్యులు భవనాలు దుర్గాల సుధాకర్ సిపిఐ నాయకులు బొగ్గు ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






# మధిరలో ఘనంగా 141 మేడే వేడుకలు

**మధిర, మే 01 (జనంసాక్షి):**

మధిర డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర డిపోకు ఆర్టీసీ కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ కార్మికులు అదేవిధంగా సిపిఐ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు వివిధ ప్రజాసంఘాల నాయకులు కూడా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు , అరుణ్ కుమారి , రామచంద్ర రావు , సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, ఐక్యత మరియు పోరాట స్ఫూర్తి అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు , ఏఐటీయూసీ నాయకులు చెరుకూరు వెంకటేశ్వర్ రావు , పెరుమాళ్ళపల్లి ప్రకాష్ , ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు షేక్ అబ్బాస్ మియా, కాలేషా విష్ణువర్ధన్ రావు , ఎం వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామకృష్ణ, సాయి కుమార్, విశ్వనాథం, సుశీల , కృపా దేవి, జానకి, మల్లేశ్వరి ,ఆనంద్ బాబు, కొండయ్య, పిచ్చిశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు..

**ములకలపల్లి: మే 2 జనంసాక్షి :**

ప్రపంచ కార్మిక ఉద్యమాలు , అమరుల త్యాగం పలితంగా వచ్చిన కార్మిక సంక్షేమ చట్టాలని 75 ఏళ్లపాటు దేశం లో అమలు చేస్తూ ముందుకు పోతున్న నేపథ్యంలో, మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలని రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చి 12 గంటలు పని అమలు, సమ్మె హక్కు లేకుండా చెయ్యటం దుర్మార్గమైన చర్య అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. పనికి తగిన వేతనం , పర్మినెంట్ ఉద్యోగం , పీఎఫ్, గ్రాట్యుటీ,ఈఎస్ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలు ఏమి లేకుండా మోదీ ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చినారని వాటిని వెంటనే రద్దు చేయాలని అన్నారు. మండలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ,బిల్డింగ్ వర్కర్స్, జీపీ వర్కర్స్, సీపీఐ శాఖ లో జెండాలు ఎగుర వేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ మండల నాయకులు నరాటి రమేష్,పువ్వాల లలితారావు, అనుముల సాయి, వీరు నాయక్, ఎస్కె జబ్బార్, నకిరికంటి పుల్లారావు, మిర్యాల వెంకన్న, వెంకట రెడ్డి, నజీర్, మస్కు రెడ్డి, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**ములకలపల్లి మే 2 జనంసాక్షి :** చికాగో నగర కార్మికుల స్ఫూర్తితో అమరవీరులను స్మరిస్తూ కార్మికుల హక్కుల పోరాట దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా మే ఒకటవ తేదీని మేడే గా జరుపుకుంటారని, ఈ సందర్భంగా మాస్ లైన్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వాడవాడల్లో కార్మిక జెండాను ఎగర వేసినట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ అన్నారు. 140వ మేడే దినోత్సవం సందర్భంగా ములకలపల్లి మండలలో మూక మామిడి లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం అయిన టియుసిఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘ పాల్వంచ డివిజన్ కార్యదర్శి శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత నిర్వహించగా, టియుసిఐ సీనియర్ నాయకులు బత్తుల ఆంజనేయులు జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కొరసా రామకృష్ణ మాట్లాడుతూ అమెరికా లోని చికాగో నగరాన ఉద్యమ పోరాట పటిమను అందిపుచ్చుకొని ఎంతోమంది కార్మిక సోదరులు తమ అమూల్యమైన రక్తాన్ని అర్పించడం ద్వారానే 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటల పని దినంగా మార్చడం జరిగిం దని దానికి సూచనంగానే ఈ మేడే నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి, సిపిఐ నాయకులు పూనం రామచందర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘ మండల సహాయ కార్యదర్శి కీసరి గోపాలరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ శాఖ కార్యదర్శి ముత్యం బిక్షం, పాయం ముత్తయ్య,ఎస్కె ఇబ్రహీం, సున్నం వీరస్వామి, సున్నం చిన రాజులు, పాయం రాజులు, పైదా కోటేష్, తానం సత్యనారాయణ, హమాలి నాయకులు ఐలయ్య, పేట్టెం నాగు, కొట్టెం రవి, నగేష్, గణేష్, ఆటో నాయకులు కిషోర్ పంచాయతీ పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు బత్తుల సంజీవరావు, కోంద్రు శ్రీను, యువకులు పొడియం ప్రేమ్ కుమార్, రింగు బాలకృష్ణ, మెచ్చ నగేష్,చంటి, దేవల్ల దాసరయ్య, రవీందర్, నరసయ్య, బిక్షం, సత్యం, యాకన్న, ముక్తేశ్వరావు, కామేష్, నాగేష్, వినోద్,గడ్డం వెంకటేష్, సున్నం శీను తదితరులు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధికి భట్టి విక్రమార్క దూరదృష్టి

**మధిర, మే 01 (జనంసాక్షి) :**



మధిర పట్టణంలోని రెండో డివిజన్‌లో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శుక్రవారం డెవల ప్మెంట్ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క దూరదృష్టి, నిరంతర కృషి ఫలితంగానే రూ. 128 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు వేగవంతంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్ల అపారమైన నిబద్ధత కలిగిన భట్టి విక్రమార్క గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, మధిర పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక అడుగని పేర్కొన్నారు. పరిశుభ్రత, ఆరోగ్యం, నగర అభివృద్ధి లక్ష్యాలతో చేపట్టిన ఈ పనులు పూర్తయిన అనంతరం మధిర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణా నాయక్, రంగా శ్రీనివాస్ రావు సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు డివిజన్ కమిటీ నాయకులు షేక్ గౌసుద్దీన్, సజ్జా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలు

**ఉలకలపల్లి మే 2 జనంసాక్షి :**

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మాదారం గ్రామపంచాయతీలో మే డే దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది సర్పంచ్ గంప సుజాత జండా ఆవిష్కరణ చేయగా, రైతు సంఘం మండల కార్యదర్శి రవికుమార్ కార్మిక సోదరులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు వారి హక్కులు తెలుసుకొని, ఎనిమిది గంటల పని విధానాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేకుంట పురుషోత్తం, అన్నవరపు శ్రీను, చనగాని వినోద్, ముది గొండ రవికుమార్, చనగాని రాములు,మద్దూరి వెంకట్రావు, ముదిగొండ సీతారాములు, సున్నం అంజయ్య, రామకృష్ణారెడ్డి, భూరం నాగబాబు, చనగాని వెంకన్న వార్డ్ మెంబర్లు పిట్టల రాధా,కొయ్యల కొయ్యల బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తి తో కార్మిక హక్కుల పరిరక్షణ కై పోరాటాలు ఉధృతం చేయాలి:సిఐటియు

**ములకలపల్లి మే 2 జనంసాక్షి :**

చికాగో నగర అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను ఉధృతం చేయాలని దినోత్సవం సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రము లోని గ్రామ పంచాయతీ వర్కర్స్ , బిల్డింగ్ వర్కర్స్,ఆశా వర్కర్స్ , హమాలి వర్కర్స్, నర్సారీ వర్కర్స్, ఆటో, వివిధ రంగాల యూనియన్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సిఐటియు జెండాలు ఎగురవేయడం జరిగింది. అనంతరం మండల కేంద్రము లో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు,వర్క రుక్మధరావు, మేకల రమేష్,కొక్కెరగడ్డ సతీష్, కారంపూడి సాయి రత్న, డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ఉమా,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు సూరం పుల్లారావు, ఓరుగంటి శ్రీను, ఎస్కె మాస్తాన్,నాయకులు హలావత్ శివ, పోక్కిలి దానియేలు,సంగు సమ్మయ్య,మోట వెంకటేశ్వర్లు,బద్రు, పూల్లారావు, వెంకన్న, రామారావు, నిమ్మల వెంకటేశ్వర్లు,ముదిగొండ రమాదేవి,వాసం కృష్ణ వేణి,బోమ్మగాని శంకర్,వగ్గేల దారయ్య.తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**కల్లూరు మే 01(జనంసాక్షి)**

కల్లూరులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం 140వ మే డే దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా టి యు సి ఐ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో మేడే వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా టియుసిఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న మాట్లాడుతూ అమెరికాలో చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద 1886లో లక్షలాది మంది కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడుతుండగా ,అక్కడున్న ప్రభుత్వం అక్రమంగా కార్మికులపై కాల్పులు జరిపిన సంఘటనలో కార్మికులు కొంతమంది చనిపోవడం జరిగింది. ఆ కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా మేడే జెండాగా ఈరోజు మనం జరుపుకుంటున్నాము అన్నారు .కార్మిక వర్గం వందల సంవత్సరాలు విరోచితంగా పోరాడి రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలను ఈరోజు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ ,కార్మికుల శ్రమను బడా కంపెనీలకు దోసి పెట్టడానికి 29 గా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి తీసుకొచ్చారని ఆరోపించారు .ఈ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది .సమ్మె హక్కు ను, సంఘం పెట్టుకునే హక్కును లేకుండా చేయటానికి కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పచ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న భయంకర యుద్ధ దాడులను ఆపాలని చిన్నపిల్లల మీద ప్రజల మీద దాడులు ఆపాలని, యుద్ధం వద్దు శాంతి కావాలని అన్నారు. యుద్ధం వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని, గ్యాస్ ,పెట్రోలు, డీజిల్ ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని ,యుద్ధ పరిణామాల వల్ల భవిష్యత్తులో ప్రజలు అనేక ఇబ్బందులు పడతారని ,వెంటనే యుద్ధం ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బాజిని సత్యం, నల్లగట్ల సీతారాములు, టియుసిఐ నాయకులు జె మాల్యాద్రి, మహిళా సంఘం నాయకులు జె .పరిమళ మండల నాయకులు ఏడుకొండలు పిచ్చయ్య, కల్లూరు మండల పెయింటర్ వర్కర్స్ రావూరి సీతారాములు, కే వెంకటేశ్వర్లు, మేడి సీతారాములు, రిక్షా కార్మికులు కే అప్పారావు, కే గురవయ్య ,కే శ్రీను హమాలి, మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కేతిరెడ్డివాగు పై బ్రిడ్జ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



**తుంగతుర్తి మే 1(జనంసాక్షి)**
గొట్టిపర్తి. పోచారం గ్రామాల మధ్య ఉన్న కేతిరెడ్డి వాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు, శుక్రవారం బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలంటూ కేతిరెడ్డి వాగు దగ్గర పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొట్టిపర్తి పోచారం గ్రామాల మధ్య ప్రజల రాక పోకలకు ఇబ్బంది పడుతున్నందున వానాకాలం రాకముందే బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కోరారు, గత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పటి మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు తుంగతుర్తి అప్పటి శాసనసభ్యులు కిశోరన్న లు సంయుక్తంగా కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు, తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు అయినా పూర్తి చేయక పోవడం వలన వర్షాకాలంలో వాగు దాటలేక గొట్టిపర్తి పోచారం కర్ణాలకుంట తండా. సంధ్యాతండ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు నాయకులు తునికి సాయిలు. గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల సోమన్న, నాయకులు హరిబాబు, యాకన్న. సురేష్. సమ్మద్. నాగేష్. ప్రవీణ్. భాస్కర్. రాజు. చిట్టి. బాబూ రావు. కూకట్ల యాకన్న. మద్దెల నరేష్. ఓడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో జరిగిన మే డే వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట మే 1 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నిర్వహించిన మే డే వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు బీర్ల అయిలయ్య గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆర్టీసీ కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, కార్మికులే సమాజ నిర్మాణానికి పునాది అని తెలిపారు. వారి కష్టపడే తత్వం వల్లనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.మొన్నటి ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్టీసీ కార్మికులు ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడుతూ, వారి సేవలు ఎప్పటికీ గుర్తుండేలా ఉంటాయని అన్నారు.దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకంగా ఉంటుందని వ్యవసాయం, పరిశ్రమలు, నిర్మాణ రంగంలో వారి సేవలు గొప్పవన్నరు. కార్మికుడే దేశానికి వెన్నుముక అనే భావనతో ఈరోజు కార్మికుల దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే వరి ధాన్యం కొనుగోలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి డిమాండ్



**చండూరు, మే - 01 (జనంసాక్షి)**
మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ఆలస్యం అవ్వడంతో ఆందోళన చెందుతున్న రైతులు. తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సుమారు నెలరోజులు అవుతున్నప్పటికీ నేటికి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో ఆందోళన చెందుతున్న రైతులు. శుక్రవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నెలరోజులుగా రోడ్లపై పడితే ప్రభుత్వం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. తాలు పేరుతో ధాన్యం దోపిడీ చేయడం, అధికారులు కేవలం కాగితాలపై మాత్రమే పని చేస్తున్నారని అన్నారు. రైతు చెమటకు గౌరవం ఇవ్వాలని, ఇది ప్రభుత్వం బాధ్యత అని, వెంటనే ప్రతి కొనుగోలు కేంద్రంలో వేగవంతమైన కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని, తేమ కొలిచే యంత్రాలను పారదర్శకంగా ఉపయోగించాలి రైతులకు ఎస్ఎంఎస్ ద్వారా కొనుగోలు సమాచారం ఇవ్వాలి. ధాన్యం నిల్వ కోసం తాత్కాలిక గోడౌన్లు ఏర్పాటు చేయాలి రైతులకు కనీస మద్దతు ధర పూర్తి స్థాయిలో చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కొనుగోలు వేగవంతం చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షం కంటే ఎక్కువగా ప్రశ్నిస్తున్నామని చెప్తున్న రాజగోపాల్ రెడ్డి రైతుల విషయంలో ఎందుకు మౌనం. యూరియా కొరత సమయంలో రైతుల పక్షాన మాట్లాడలేదు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి "సోషల్ మీడియా రీల్స్కే" పరిమితం అవుతున్నారు తప్ప ప్రజల సమస్యలపై స్పందన లేదని అన్నారు. సత్వరమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. వారితో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి, మంచికంటి వెంకటేశ్వర్లు

**గుర్రంపోడు మే 01 (జనంసాక్షి) :**
గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వివాహ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. గ్రామానికి చెందిన నల్ల శ్రీరాములు కుమార్తె వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు కూడా పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, కునూరు సైదిరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ప్రసాద్, షేక్ సిరాజ్ మరియు ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. నల్ల శ్రీరాములు కుటుంబ సభ్యులు అతిథులకు సాదర స్వాగతం పలికారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

## ○రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ○ సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



రామన్నపేట, మే1 (జనంసాక్షి):
చికాగో అమరుల స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం అవలబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జండా ఆవిష్కరణ, ర్యాలీలు నిర్వహించి ఉత్సాహ పూరితంగా మే డే ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ.. అధిక పని గంటల భారాన్ని తగ్గించి కార్మికుల శ్రమను దోచుకుంటున్న విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగస్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా మేడే ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు లేనిదే ప్రగతి లేదని కార్మికుల శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దానికి కొమ్ము కాస్తున్న పాలక వర్గాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించి హక్కులను సాధించాలని, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోరాడి సాధించు కున్న హక్కులను కాలరాశి నాలుగు లేబర్ కోట్ల రూపంలో నూతన విధానాన్ని తీసుకొచ్చి కార్పొరేట్లకు తివాచీ పరుస్తుందని అన్నారు. జాతి సంపదను అదాని అంబానీ అమెరికాకు తాకట్టు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందని హెద్దేవా చేశారు. పోరాటాల ద్వారానే దోపిడీ విధానానికి చరమగీతం పాడాలని మేడే స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు మనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు, నాయకులు గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, మీర్ ఖాజా అలీ, బావండ్ల పల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, వేముల సైదులు, ఎండి రషీద్,తొలుపులూరి శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్,అప్పం సురేందర్,మేడి ముకుంద, పల్లె సత్యం, బావండ్లపల్లి సత్యం, బోళ్ల వెంకన్న, ఆముద ఆంజనేయులు,పాలం అంజయ్య, కుందూరు వెంకటేష్, తరిగొప్పుల వెంకట్ రెడ్డి,పెండెం బ్రాహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడాలి

## సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, మే 1 (జనంసాక్షి):**
ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేడే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు. చౌరస్తాలో భవన నిర్మాణ కార్మిక సంఘము, వ్యవసాయ మార్కెట్ వద్ద సిమెంటు, హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాలను ఎగురవేశారు. చౌరస్తా నుంచి మార్కెట్ వరకు డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులోని కార్మిక సంఘము భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంగం అధ్యక్షుడు ముదిగొండ లక్ష్మయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరా చారి, సోంలా నాయక్, కళ్ళు చరణ్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి క్రిష్ణ, బాలు నాయక్ హమాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## సురేష్ రావు

నియోజకవర్గంలో కేవలం 350 ఇండ్లు మాత్రమే అందించి చేతులు దులుపుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి అర్హులైన వారందరికీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మొదటి విడుతలో కేటాయించారని వారంతా వెంటనే ఇండ్లను పూర్తి చేసుకోవాలని ఇంకా అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం గ్రామానికి చెందిన దాత అర్తి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, నాయకులు దొంగరి సైదులు, దొంగరిసోమేశ్వరరావు,పిన్నని జనార్ధన్, బిట్టు భాస్కరరావు, గుగ్గిళ్ళ సాంసంగ్, బొల్లేపల్లి ఉదయ్, మల్లెపల్లి వీరభద్రయ్య, షేక్ రషీద్, పత్తిపాక వెంకటేశ్వర్లు, ఆర్తి సూర్యనారాయణ,పత్తిపాక మట్టయ్య,వార్డ్ సభ్యులు నన్నెపంగ విజయ, చింతమల్ల నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# దత్తత సహాయ కేంద్రంపై అవగాహన



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సూర్యాపేట లోని కొత్త బస్టాండ్ వద్ద దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దత్తత సహాయ కేంద్రం ద్వారా ప్రయాణికులకు చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ గురించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను , అక్రమ దత్తతకు పాల్పడితే ఎదురయ్యే సమస్యలు, చట్టపరమైన కేసులు, శిక్షల గురించి అవగాహన కల్పించారు.దత్తతకు సంబంధించిన వివరాలను కలిగిన ప్రచార పత్రాలను పంపిణీ చేశారు.పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ప్రభుత్వం అనుమతించిన విధానాల ద్వారానే ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాల రక్ష భవన్ పీఓలు నాగరాజు, నాగులు మీరా, శ్రీలక్ష్మి, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధి కిరణ్, ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా బాధులు వగ్గు సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# బేటీ బచావో- బేటి పడవో పై అవగాహనా

**దేవరకొండ, మే 01(జనంసాక్షి)**

దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామంలో శుక్రవారం బచావో- బేటి పడవో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి చిట్టెమ్మ మహిళల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలన, మారకద్రవ్యాల వినియోగం, సైబర్ క్రైమ్ నేరాలపై, మిషన్ వాత్సల్య పథకం పై,అక్రమ దత్తత పై చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముంత విజయలక్ష్మి మల్లేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేయాలని, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని,చెడు స్నేహాలకు, చెడు అలవాట్ల కు, దూరంగా ఉండాలని సూచించారు , చిన్నపిల్లలు మొబైల్ వాడకం తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్,విజేత,రమణ, ఆశ వర్కర్ సునీత,గ్రామంలోని కిషోర బాలికలు, తల్లులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు సేవా సహకార సంఘం సిఈఓ పల్లా తిరుపతిరెడ్డి కుతురు పల్లా సహస్ర రెడ్డి 13వ జన్మదిన వేడుకలు కార్మిక సంఘాల నేతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, ముదిగొండ లక్ష్మయ్య, కార్మిక సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# ఘనంగా మాధవ రెడ్డి జయంతి వేడుకలు

## విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



**భువనగిరి మే1 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని జిల్లా ఆసుపత్రి సమీపంలో ఉన్న కీర్తిశేషులు మాజీ మంత్రి మాధవ రెడ్డి విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉమా మాధవ రెడ్డి, మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ తంగడపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తంశెట్టి మంజుల వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి తదితరులు హాజరై మాధవ రెడ్డి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాధవ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి. విరేశం, డొప్పు వెంకటేష్, ముదిరాజ్, ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బచ్చు శ్రీనివాస్, శేఖర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎరుకల నాంచారమ్మ తల్లి జాతర



**భూదాన్ పోచంపల్లి, మే 1 (జనంసాక్షి):** మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో గల ఎరుకల నాంచారమ్మ తల్లి జాతరను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుకల నాంచారమ్మ తల్లి ఆలయం రాష్ట్రంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని అన్నారు. తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ దేవతలను ఆరాధించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. పురాతన దేవాలయాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పెరమాండ్ల మహాలక్ష్మి దానయ్య, తెలంగాణ రాష్ట్ర ఎరుకలి సంఘం నాయకులు కుర్రు కూతాడి రాములు, రాష్ట్ర నాయకులు బణపురం ప్రభాకర్, బూరాకుల రాములు, సత్యనారాయణ, కూతాడి భాస్కర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్టుకూరు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బీజేపీ మండల పట్టణ అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, డబ్బికార్ సాహెహ్, జిల్లా నాయకులు చిక్క కృష్ణ, గంజి బస్వలింగం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన ఘనంగా మేడే ఉత్సవాలు

**కనగల్ మే 1 (జనంసాక్షి)**

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలను కార్మికులు ఐక్యతతో జరుపుకున్నారు. కనగల్లులో ఐద్వా నాయకురాలు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పాల్గమాట్లాడుతూ కార్మికుల శ్రమను కారు చవుకగా దోచుకొనే దోపిడీదారులకు వ్యతిరేకంగా కార్మికులు కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులకు భంగం కలగకుండా చట్టాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, సిపిఐ మండల కార్యదర్శి గంట సత్యనారాయణ, ఎండి సుల్తానా, ఎండి అక్రమ్, బ్రహ్మానంద రెడ్డి, కందుల సైదులు, వేముల సాయమ్మ, వేముల రమేష్, శంకర్, కొంక దేవేందర్ వనం యాదయ్య సిఐటియు, ఏఐటీయూసీ, టిఎన్టియుసి, వ్యవసాయ కార్మిక సంఘాల బాధ్యులు ఉత్సవాలలో పాల్గొన్నారు.





# జగన్ డ్యాన్స్ స్టూడియో' వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

**దేవరకొండ, మే 01(జనంసాక్షి)**

విద్యార్థులు చదువుతో పాటు లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని దేవరకొండ సీఐ పి వెంకట్ రెడ్డి తెలిపారు. పట్టణంలో నూతనంగా ప్రారంభించిన జగన్ డ్యాన్స్ స్టూడియో సమ్మర్ క్యాంప్ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్టూడియోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవుల్లో పిల్లలు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా తమలోని ప్రతిభకు పదును పెట్టలని,డ్యాన్స్, వంటి అంశాలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. స్టూడియోలో వెస్ట్రన్, ఫోక్, జుంబా, దండియా వంటి విభాగాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింహులు, ఆర్.కె. సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్నా రామకృష్ణ, ముషీని అంజి, కరాటే మాస్టర్ శ్రీను, కౌన్సిలర్ సాయి, డ్యాన్స్ మాస్టర్ క్రాంతి, గుండాల వెంకట్ యాదవ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా వాత్సల్యలో బుద్ధ పూర్ణిమ వేడుకలు

◆ శాంతి, అహింస మార్గమే మానవాళికి దారి

◆ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, సెక్రెటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్





**భువనగిరి, మే 1 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధమత స్థాపకుడు గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
కార్యక్రమంలో వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచానికి శాంతి, అహింస, మానవత్వం మార్గాన్ని చూపిన మహామానవుడు గౌతమ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధుడు చెప్పిన దయ, కరుణ, సహనం, సమానత్వ భావనలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన గొప్ప జీవన సూత్రాలని అన్నారు. బుద్ధ పూర్ణిమ మనకు శాంతి, సత్యం, ధర్మం మార్గంలో నడవాలని గుర్తు చేసే పవిత్ర దినమని తెలిపారు.
వాత్సల్య గ్రూప్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గౌతమ బుద్ధుని బోధనలు సమాజ నిర్మాణానికి శాశ్వత మార్గదర్శకాలని పేర్కొన్నారు. బుద్ధుడు ఉపదేశించిన శాంతి, అహింస, సమానత్వం, మానవసేవ వంటి విలువలు నేటి యువతకు అత్యంత అవసరమని చెప్పారు. విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలను అలవర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాత్సల్య గ్రూప్ యాజమాన్యం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో "జై భీమ్ – జై బుద్ధం" నినాదాలు మార్మోగాయి. ఈ వేడుకల్లో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల డీన్ డా. మొగిలిచర్ల ప్రదీప్, ప్రిన్సిపల్ బి.వి. రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ సురేష్, వాత్సల్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ భవాని, అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్, రామాంజనేయులు, సునీల్, స్రవంతి, వెంకటేశ్వర్లు, నర్మదా, రేఖ, అనూష, పరమేశ్వరి, రచన, హేమలత, ఉమా మహేష్, గుమ్మిడెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హాలియాలో ఘనంగా'ప్రకృతి' వివాహ వేడుకలు



**హాలియా, జనంసాక్షి మే 01:**
నేటి ఆధునిక జీవితంలో వివాహాలు, పుట్టిన రోజులు లాంటి శుభకార్యాలు ఆడంబరాలకు, ప్లాస్టిక్, రసాయనాలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవడం సహజంగా మారి పోయింది. కానీ ఈ ట్రెండుకు భిన్నంగా, హాలియాలోని 'ధమ్మ యోగ కేంద్రం' ఒక సరికొత్త మార్గాన్ని ప్రస్తావించింది. ప్రకృతికి విఘాతం కలగకుండా, ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని చాటుతూ శుక్రవారం ఉదయం రేపాల వెంకన్న?రేపాల మంజుల దంపతుల వివాహ వేడుకను 'ప్రకృతి సిద్ధం' విధంగా నిర్వహించారు.

**పుచ్చకాయే కేకు, పూలే అలంకరణ**
ఈ వివాహ వేడుకలో మైదా?స్ప్రింకుల్స్ కేకులకు బదులుగా పుచ్చకాయను కేకు ఆకారంలో తీర్చిదిద్ది, గౌరవార్థంగా కట్ చేశారు. రసాయన రంగులు, ప్లాస్టిక్ వస్తువుల వాడకం ఏ మాత్రమైనా చూడకుండా, కేవలం పండ్లు, పుష్పాలతోనే పూర్తి వేడుకని రూపొందించి, అందరినీ ఆశ్చర్యపరిచారు..

**ఆచార్య ఆర్య మైత్రేయ అభినందన**
వివాహ వేడుకలో పాల్గొన్న రేపాల వెంకన్న మంజుల దంపతులను మండలి వ్యవస్థాపకుడు ఆచార్య ఆర్య మైత్రేయ గులాబీ పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన సంస్కృతి ప్రకృతితో ముడిపడి ఉంది. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్, రసాయన కేకులను విడిచి, పండ్లు, పూలతో వేడుకలు జరుపుకుంటే ఆరోగ్యం మాత్రమే కాదు, సమాజానికి సందేశం కూడా అందుతుంది" అని పేర్కొన్నారు.

**ఆదర్శంగా నిలిచిన ప్రకృతి వేడుక**
శబ్ద కాలుష్యం, చెత్తాచెదారం లేకుండా, తక్కువ ఖర్చుతో ఆత్మీయంగా జరిగిన ఈ కార్యక్రమం స్థానికంగా విస్తృతంగా చర్చనీయాంశమైంది. ప్రతి ఇంటి శుభకార్యాలను ఇలాంటి ప్రకృతి సిద్ధం విధంగా నిర్వహించాలని కోరుతూ, ఈ వివాహ వేడుక అన్ని వర్గాలకు ఆదర్శంగా నిలిచింది. ధమ్మ యోగ కేంద్రం సభ్యులు, శిక్షణార్థులు కూడా పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఇరిగేషన్ కాలువ పనులు పరిశీలన

## పనుల దగ్గర కూలీలకు వసతులు కల్పించాలి

## ఎంపీడీవో సునీత

**నూతనకల్ మే1(జనంసాక్షి)**
మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి అని ఎంపీడీవో సునీత అన్నారు శుక్రవారం ఎర్రపహాడ్ లో మైనర్ ఇరిగేషన్ కాలువ పనులను సందర్శించి పరిశీలించారు ఉపాధి కూలీలకు టెంట్ త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు ఈసీ డిఆర్పి రజిత పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ వేజ్ సీకర్స్ పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ కమిషనర్ గా కే రవీందర్ రెడ్డి

**హాలియా జనం సాక్షి మే 01**
హాలియా మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా కే రవీందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ ఛైర్మన్ చింతల చంద్రారెడ్డి మరియు వైస్ ఛైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ గారు సాదరంగా స్వాగతం పలికారు ?. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కూడా పాల్గొని నూతన కమిషనర్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





## మే డే సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

## సేవలకు కౌన్సిలర్ సరిత గౌడ్ అభినందనలు

**భువనగిరి మే1 (జనంసాక్షి)**
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా 28వ వార్డులో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, నిత్యం వార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. వారి కృషి వల్లనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర వేసవి దృష్ట్యా, ఎండలను తట్టుకుని తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా పారిశుధ్య సిబ్బందికి టోపీలు, వాటర్ బాటిళ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు పోత్నక్ సన్నీ, వార్డు సభ్యులు నానంచర్ల శివ, మాటూరి సుశాంత్, దాస మణికంఠ, మాటూరి సుహాల్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డలో ఐఎన్టీయుసీ-3194 మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, డీఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకట రమణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశగాని పాపయ్య గౌడ్, సంఘ నాయకులు.

## కార్మికుల పోరాట ఫలితం 'మే డే' నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ..

హాలియా,మే1 (జనంసాక్షి)
కార్మికుల పోరాట ఫలితమే మే డే సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం నాడు హాలియాలో బి ఆర్ ఎస్ కార్మిక సంఘం (ఎటీబిబీ) జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నోముల భగత్ కుమార్, నియోజకవర్గ కార్మికులకు, కర్షకులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. 'కేసీఆర్ హయాంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఆర్టీసీ కార్మికులకు జీతభత్యాలు పెంచాం. ఆరోగ్య బీమా, ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సాయం, సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేశాం. లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు అందించాం' అని గుర్తు చేశారు.కార్మికుల హక్కుల కోసం బిఆర్ఎస్ తరపున నిరంతరం పోరాడతామని, మే డే స్ఫూర్తితో కార్మికుల ఐక్యత, సమానత్వం కోసం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 'శ్రమజీవులతోనే అభివృద్ధి, మానవజాతి పురోగతి సాధ్యమే. దేశం, రాష్ట్ర అభివృద్ధిలో కార్మికులు కీలక భాగస్వాములు. రాష్ట్ర కార్మికులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను' అని అన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక నాయకులు పాల్గొన్నారు. ఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి, మే 1 జనంసాక్షి :**
మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో బోడ ఉమావతి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ రాపోలు కావ్య వేణుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని చెప్పారు. లబ్ధిదారులు బోడ ఉమాదేవి, సత్యనారాయణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి చిలివేరు గీత పాల్గొన్నారు.

# కార్మికుల పోరాట ఫలితమే ఎనిమిది గంటల పని విధానం

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్







**భువనగిరి, మే 1 (జనంసాక్షి)**
ప్రపంచ కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన 8 గంటల పని హక్కును కాపాడుకోవడం ప్రతి కార్మికుడి బాధ్యత అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. 141వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సివిల్ సప్లై హమాలీ యూనియన్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్, కొత్త బస్టాండ్‌తో పాటు ఉప్పల్, ఘట్కేసర్, యాదగిరిగుట్ట, వలిగొండ, మోత్కూరు, తుక్కాపూర్, స్వర్ణగిరి, రేణుక ఎల్లమ్మ గుడి ఆటో స్టాండ్ ప్రాంతాల్లో నిర్వహించిన జెండావిష్కరణ కార్యక్రమాలకు ఎండీ ఇమ్రాన్ ముఖ్య అతిథిగా హాజరై ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు సాగించిన పోరాటాల ఫలితమే మే డే అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు ? వేతనాల కోడ్, పరిశ్రమ సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత-ఆరోగ్య కోడ్ ? కార్మికులకు మేలు చేయకుండా యజమానులకు అనుకూలంగా మారుతున్నాయని విమర్శించారు. 12 గంటల పని విధానానికి దారితీసే నిబంధనలు, ట్రేడ్ యూనియన్ హక్కులపై పరిమితులు, కాంట్రాక్ట్ విధానాల విస్తరణ వంటి అంశాలు కార్మికులకు నష్టం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలను పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, సామాజిక భద్రత హక్కులను విస్తరించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు. 1886లో అమెరికాలో జరిగిన కార్మికుల పోరాటాల ఫలితంగా 8 గంటల పని విధానం సాధ్యమైందని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో నేటి కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సూచించారు. కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలి, ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పస్తువుల అభిలాష్, నాయకులు చింతల మల్లేష్, పిన్నం జగన్, వల్డస్ నరసింహ, ముంతాజ్ బేగం, బాగుల వసంత, కొత్త కృష్ణ, నీరుడు శేఖర్, బోడ స్వామి, మట్ట కుమార్, జ్ఞానేశ్వర్, రచ్చ మోహన్ దాస్, రసాల భాస్కర్, షరీఫ్, కొలిపాక మల్లయ్య, కృష్ణ, స్వామి, జగన్, పుష్ప, సుగుణ, ఉమారాణి, లలిత, నిర్మల, లక్ష్మి, సోమ నరసయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవం

**హాలియా. జనంసాక్షి మే 01**
ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా హాలియ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల పని గంటలు అప్పుడు 12 నుండి 16 గంటలు ఉండేవని అలాంటి సమయంలో 8 గంటల పనిదినం కోసం అమెరికా దేశంలోని చికాగోలో జరిగిన పోరాటంలో ఎంతోమంది కార్మికుల బలిదానంతో 8 గంటల పనిదినం అమలులోకి వచ్చింది ఆ రోజునే మే 1 తేదీనీ మేడే గా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గౌని రాజారమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యాలు, మార్కెట్ దడువాయి మండల అధ్యక్షుడు వెంకటయ్య, కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రమణయ్య , మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ నసీరుద్దీన్, నాలుగు చక్రాల తోపుడు బండ్ల సంఘం సభ్యులు వాడాల లక్ష్మయ్య, చెన్న కృష్ణ,మైనొద్దీన్, సైదా, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మే 1 (జనంసాక్షి):**
బిఆర్ఎస్, టీడీపీ, ఎలిమినేటి మాధవరెడ్డి అభిమాన సంఘాల ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం చౌరస్తా వద్ద, పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఎలిమి నేటి మాధవరెడ్డి స్మారక భవనం వద్ద, మాధవరెడ్డి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బడుగు దానయ్య, మాధవరెడ్డి అభిమాన సంఘం నాయకులు కొమురెల్లి నరసింహారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, కౌన్సిలర్లు బాత్క లింగస్వామి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు గునిగంటి మల్లేష్ గౌడ్, సిలువేరు బాల నర్సింహా, నాయకులు రావుల శేఖర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, సామల మల్లారెడ్డి, పగిల రామ్ రెడ్డి, రామిడి జంగారెడ్డి, కర్నాటి నరసింహ, అంజమ్మ, గుండు రాజేశ్వరి, కలుకూరి శ్రీకాంత్, నోముల ఉపేందర్ రెడ్డి, వేముల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నందిని సిధారెడ్డి,ఏనుగు నరసింహా రెడ్డి లకు అభినందన సత్కారం



**జనం సాక్షి /ఆలేరు :** కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిధారెడ్డి కి,ఐఏఎస్ హోదా పొందిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాల కులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి కి యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆలేరు లోని వి.ఆర్.జూనియర్ కళాశా లలో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా జిల్లా రచయితల సంఘం,దాని అనుబంధ సాహిత్య సంస్థల ప్రతినిధులు సిధారెడ్డి,నరసింహా రెడ్డి లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగ్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ ఏ ఫలితం ఆశించకుండా కవి తన లక్ష్యం వైపు ప్రయాణం సాగించినపుడు ఇలాంటి ప్రోత్సాహకాలు మరింత బాధ్యతను పెంచుతాయి అన్నారు. సమాజంలో కవి బాధ్యత అందుకున్నా ఎక్కువ అంటూ ఎప్పటికప్పుడు లోక పరిశీలన చేస్తూ తన అభిప్రాయాన్ని కవిత్వంగా ప్రకటించాలని అన్నారు. ఏనుగు నరసింహా రెడ్డి ప్రసంగిస్తూ తాను మొదట ఇష్టంగా చదువుకున్న చదువు నన్ను ఇంతవాన్నిగా చేసిందని, అందులో తెలుగు భాషా సాహిత్యాలు కవిగా , అధికారిగా నిలబెట్టాయని అన్నారు. కవిగానే చివరి వరకు కొ సాగాలన్నది తన అభి మతమని అన్నారు.ఈ కార్య క్రమంలో శ్రీరామోజు హర గోపాల్, అమ్మాయాది సత్యనారాయణ,డాక్టర్ లింగం పల్లి రామచంద్ర, బండిరాజుల శంకర్, అయ్యప్ప, బండారు జయశ్రీ, ఎస్. ఎన్.చారి,అభినయ శ్రీని వాస్, దేవినేని అరవింద రాయుడు,తౌర్ర ఉప్పలయ్య, పోరెడ్డి రాజేశ్వరి, గుమిడెల్లి వెంకన్న, బయ్యాని రాజు,మర్రి జయశ్రీ, రామ్ ప్రసాద్, మోత్కూరు సుజాత,బైరపాక స్వామి,బాలరాజు,శ్రీరామకృష్ణ విద్యాలయం ఆచార్య బృందం,జనగాం సాహితీ మిత్రులు తదితరులు పాల్గొన్నారు .జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.



## ఘనంగా మే డే వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో శుక్రవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో ఆ సంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,



డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్యతో పాటు పలువురు





నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడాలి



**భూదాన్ పోచంపల్లి, మే 1 (జనంసాక్షి):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికుల హక్కులను హరిస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి పట్టణంలో 140వ మేడే ఉత్సవాల సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో నర్సింహ మాట్లాడుతూ, 8 గంటల పని దినం కోసం చికాగో కార్మికులు చేసిన పోరాటం ఫలితంగానే కార్మిక హక్కులు సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం 12 గంటల పని విధానం, నాలుగు లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ బిల్లు వంటి నిర్ణయాలతో కార్మికులు, రైతులు, పేదల జీవితాలతో చెలగాటమాడు తోందని విమర్శించారు. కార్మిక-కర్షక ఐక్యతతో హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షత వహించగా, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బాక జగన్, రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు బుగ్గ లక్ష్మయ్య, నెల్లికంటి జంగయ్య, కోట అశోక్, నోముల కృష్ణారెడ్డి, పోన్నమోని కృష్ణ, పుష్పలత, చుక్క రజినీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి ,మే 1 (జనంసాక్షి)**
మే 10వ తేదీన నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సోమవారం 4 వ తేదీన కొలనుపాక జైన్ మందిరంలో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు మండలంలోని ప్రతి కార్యకర్త తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్ నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, వార్డు సభ్యులు బత్తుల అనిల్ కుమార్, సోమోళ్ల కర్ణాకర్ ,గుండెబోయిన మల్లేశం, ప్రభాకర్ ,వల్లపు ప్రసాద్, కానుగంటి భాను యాదవ్, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత
## విద్యుత్ వినియోగ దారులు సహకరించాలి
### విద్యుత్ శాఖ డీఈ బి. బాల్య నాయక్

**కొండమల్లేపల్లి మే 1 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో గల 132/33 కేవీ సబ్ స్టేషన్ లో శనివారం మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొండమల్లేపల్లి, దేవరకొండ,పి ఏ పల్లి, చింతపల్లి,నేరడు గొమ్ము మండలాలకు సంబందించి కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈ బి. బాల్య నాయక్ తెలిపారు. కాబట్టి సమస్యను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అంతరాయానికి గృహ, వాణిజ్య,పారిశ్రామిక వినియోగదారులందరూ సహకరించగలరని కోరారు.





## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, మే 1 (జనంసాక్షి)**
తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పురోహితుడు రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారిని అమ్మవార్లను ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. కళ్యాణమనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు .అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.**
తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటగిరి లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు .ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారూ .



## మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడాలి
### సి ఐ టి యూ జెండాను ను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ రామారావు

**పెన్ పహాడ్, మే 01 (జనం సాక్షి) ;**
మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో సి ఐ టి యు ఆధ్యర్యంలో నిర్వహించిన 140వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు రణపంగ కృష్ణ జిల్లా నాయకులు దన్యాకుల శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనగా అన్నారం సిఐటియు హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సి ఐ టి యూ జెండాను గ్రామ సర్పంచ్ సుందరి రామారావు ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రణపంగ కృష్ణ మాట్లాడుతూ, అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం అమలు చేయాలని కార్మిక లోకం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే పాలకవర్గం విచక్షణారహితంగా కార్మికులపై కాల్పులు జరిపిందని, ఆ కాల్పుల్లో మరణించిన కార్మికులు చిందించిన రక్తంతో ఏర్పడినదే ఎర్రజెండా అని అది నేటికీ స్ఫూర్తిదాయకమని, ఆ పోరాట స్ఫూర్తితో మనదేశంలో అనేక పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు వచ్చాయని వాటిని బిజెపి రద్దుచేసి నాలుగు రకాల లేబర్ కోడ్ బిల్లులు తీసుకొచ్చిందని వాటిని వెంటనే రద్దు చేసేంతవరకు అన్ని రంగాల కార్మికులు ఐక్యతతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు హమాలీ వర్కర్స్ పట్టేటి బిక్షం, కోల సైదులు, రాములు, సైదులు, వెంకన్న, నర్సయ్య, లచ్చయ్య, మేకల నాగయ్య, అంతయ్య, గ్రామపంచాయతీ వర్కర్లు సైదులు, సుధాకర్, హమాలీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది
## హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా జనంసాక్షి :**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు హాలియా మున్సిపల్ కార్యాలయంలో క వీధి వ్యాపారులు, తోపుడుబండ్ల యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, దుకాణాల నుండి వచ్చే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపాలిటీ వాహనానికి అందజేయాలని, అలాగే ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టంగా తెలియజేశారు. ఇలా చెత్తను వేరు చేయడం వల్ల స్వచ్ఛత, పర్యావరణ రక్షణ మాత్రమే కాకుండా నగరం యొక్క మొత్తం నాణ్యత పెరుగుతుందని గుర్తు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి హాలియా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ, సాగర్ రోడ్డు మరియు మిర్యాలగూడ రోడ్డు జంక్షన్ల వద్ద తోపుడుబండ్ల వ్యాపారులు రోడ్ల మీదే బండ్లను నిలుపుకొని వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నది, దీని వల్ల పలు రకాల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పష్టంగా హెచ్చరించారు. కావున తోపుడుబండ్ల వ్యాపారులు జంక్షన్‌లకు కొంచెం దూరంగా, పాదచారులకు ఇబ్బంది కలగని విధంగా, రహదారులపై వ్యాపారం చేయకుండా దుకాణ సముదాయాలను మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ గారు, 5వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు శ్రీ చిట్టిపోలు కరుణాసాగర్ గారు, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీ బొంగరాల ఏసు రాజు గారు, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు శ్రీ మజహర్ మొహినుద్దీన్ గారు, 11వ వార్డు కౌన్సిలర్ శ్రీ దేపావత్ ప్రసాద్



నాయక్ గారు, 12వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు శ్రీ ఎడవల్లి రంజిత్ గారు, ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు శ్రీ అన్వర్ ఉద్దీన్ గారు, పుర ప్రముఖులు, తోపుడుబండ్ల వ్యాపారస్తులు, మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా వీధి వ్యాపారులకు, పౌరులకు నిబంధనలు, వారి బాధ్యతలు మరియు సహకార ధోరణి గురించి పూర్తి అవగాహన కల్పించబడింది. ప్రజా భద్రత, స్వచ్ఛత, పర్యావరణ రక్షణకు సహకరించే విధంగా ప్రతి వీధి వ్యాపారి, వ్యాపార స్థాపన నడపాలని హాలియా పురపాలక సంఘం ప్రజలకు మనవి చేస్తున్నది.

## ఆసక్తి గల భవన యజమానులు సంప్రదించాలి

సూర్యాపేట (జనంసాక్షి):
సూర్యాపేట పరిసర ప్రాంతాల్లో రెసిడెన్షియల్ బాలికల కళాశాలను నిర్వహించుటకు 50 గదులు, కిచెన్, డైనింగ్ హాల్ తో పాటు 40 బాత్ రూమ్స్, టాయిలెట్లు కలిగి ఉన్న ఆసక్తి గల భవన యజమానులు తమను సంప్రదించాలని టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ జోన్ ఫిఫ్త్ జోనల్ ఆఫీసర్ జె.విద్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫీస్ పని వేళలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య 08682 223898 నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# మోడీ ఫాసిస్టు ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

## సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దేశోజు మధు

నూతనకల్ మే1(జనం సాక్షి)
140వ మే డే ని పురస్కరించుకొని శుక్రవారం చిల్పకుంట్ల గ్రామంలో సిపిఐ (ఎం-ఎల్ )న్యూ డెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు మందడి భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య జండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు దేశోజు మధు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక సోదరులు కర్షకులు 12 గంటల సమయాన్ని కుదించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని అనేక ఉద్యమ పోరాటాలు నిర్వహించారు అమెరికాలోని చికాగో నగరాన ఉద్యమ పోరాట పటిమను అందిపుచ్చుకొని ఎంతోమంది కార్మిక సోదరులు తమ అమూల్యమైన రక్తాన్ని రుణప్రాయంగా అర్పించారని అందులో భాగమే ఈనాడు 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు పని దినాన్ని ఈ కార్మిక సోదరులు యాజమాన్యాల మీద విజయం సాధించిన దినంగా నాటి నుండి ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి అంటూ ఐక్యతతో ఏదైనా సాధించగలమని అందులో భాగమే ఈరోజు మనం మే 1న విజయం సాధించుకున్న సందర్భంగా జండా ఎగరవేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోలాగాని రమేష్ ముండ్ల మల్లయ్య జటంగి సతీష్,బాణాల వెంకటరెడ్డి సోమయ్య ముండ్ల మల్లయ్య నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ ఇండస్ట్రీస్ వద్ద ఘనంగా మే డే వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు







మాడుగుల పల్లి , మే 01( జనంసాక్షి):
మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ పరిధిలో గల విశాఖ ఇండస్ట్రీస్ ప్రాంగణంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు మొదటగా మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి కార్మిక జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు అనంతరం ఐ ఎన్ టి యు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పాల్గొని జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమశక్తికి గౌరవంగా మే డే జరుపుకోవడం సంతోషకరమని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు అదేవిధంగా, బి ఆర్ ఎస్ కె వి ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం. కోటిరెడ్డి, నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ లు పాల్గొని జెండాను ఎగురవేశారు కార్మిక సంక్షేమమే లక్ష్యంగా సంఘాలు పనిచేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, యూనియన్ లీడర్లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలువిశాఖ ఇండస్ట్రీస్ కార్మికులు పాల్గొన్నారు.

# మోటకొండూరుకు 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'

### ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి

మోటకొండూరు ,మే 1(జనంసాక్షి):
మోటకొండూరు మండల కేంద్రంలో అత్యాధునిక వసతులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి మోటకొండూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యగిరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఈ పాఠశాలను మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య నాయకత్వంలో మోటకొండూరు మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..!

పి.ఏ.పల్లి,మే 01(జనంసాక్షి)
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల 132/33కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు జరుగుతునందు వలన శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొండమల్లేపల్లి, దేవరకొండ,పి.ఏ.పల్లి,చింతపల్లి,నేరడు గొమ్ము మండలాలకు సంబంధించి కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో వినియోగదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.కాబట్టి సమస్యను దృష్టిలో ఉంచుకొని సహకరించగలరని విద్యుత్ శాఖ డీఈ బి.బాల్య నాయక్ ఒక ముఖ్య ప్రకటనలో తెలిపారు.

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని చుట్టుముట్టిన మంటలు - తప్పిన ప్రమాదం

చిలుకూరు, మే 1(జనంసాక్షి):
కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలోని 14 మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న చిలుకూరు మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి శుక్రవారం భారీ అగ్నిప్రమాదం తప్పింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో కోదాడ, హుజూర్నగర్ రహదారి ప్రక్కన కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ఏర్పాటుచేశారు. శుక్రవారం గుర్తు తెలియని రైతులు తమ పొలాల్లో వరి కొయ్యలను తగలబెట్టేందుకు అగ్నిని రాజేశారు. కొనుగోలు కేంద్ర సిబ్బంది ఎవ్వరు లేకపోవడంతో గమనించిన స్థానికులు, కొనుగోలు కేంద్ర సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. సుమారు 20 రాశుల మొక్కజొన్న నిల్వలు కేంద్రంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంటలు అదుపు కానట్లయితే ప్రమాదం తీవ్రంగా ఉండేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.





# జిల్లాలో నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో నేడు జరిగే నీట్ పరీక్షకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.సూర్యాపేట జిల్లాలో 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు ఉదయం 11 గంటల నుండే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రతి కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గదిలో ఫ్యాన్లు, వెలుతురు, తాగునీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం జిల్లాలోని వివిధ మండలాల నుండి సూర్యాపేట పట్టణానికి అదనపు బస్సు సర్వీసులను నడపాలని ఆర్టీసీ అధికారులను సూచించారు.ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణ చికిత్స అందించడానికి ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం లేదా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆధార్ కార్డ్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట ఉండాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ వాచీలు,క్యాలిక్యులేటర్లు, మొబైల్ ఫోన్లు, మెటల్ వస్తువులను లోపలికి అనుమతించడం జరగదన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందే చేరుకోవడం మంచిదన్నారు. అడ్మిట్ కార్డ్‌లో సూచించిన కేంద్రాన్ని ఒకరోజు ముందే చూసుకోవాలని సూచించారు.



# రక్షణ కోరిన జంటకు రక్షణతో పాటు 'ఆర్థిక' చేయూత

### ప్రేమ వివాహం చేసుకుని పోలీసులను ఆశ్రయించిన జంటకు సర్పంచ్,ఉప,సర్పంచ్ ఆర్థిక సాయం

### చందంపేట పోలీస్ స్టేషన్‌లో రూ.10,000 అందజేత, నూతన జీవితానికి అండ

చందంపేట మే 01(జనంసాక్షి)
ప్రేమించి పెళ్లి చేసుకుని కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందులు ఎదురవుతుండడం తో రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించిన యువ జంట సునీల్ కుమార్ నందిని కు సర్పంచ్ చంద్రమ్మ సాలయ్య మరియు ఉప సర్పంచ్ రాజు అండగా నిలిచారు. గురువారం చందంపేట పోలీస్ స్టేషన్‌లో నూతన దంపతులకు రూ. 10,000 ఆర్థిక సాయం అందజేశారు.వివరాల్లోకి వెళితే,చందంపేట మండలానికి చెందిన ఓ యువ జంట కొంతకాలంగా ప్రేమించుకుని ఇటీవల పెద్దల అంగీకారం లేకుండానే వివాహం చేసుకున్నారు. అయితే ఇరు కుటుంబాల నుంచి వ్యతిరేకత రావడంతో తమకు రక్షణ కల్పించాలని కోరుతూ చందంపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న సర్పంచ్,ఉప సర్పంచ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని జంటతో మాట్లాడారు. పోలీసుల సమక్షంలో ఇరువురికి కౌన్సెలింగ్ ఇచ్చి, నూతన జీవితం ప్రారంభించేందుకు తక్షణ సాయంగా రూ. 10,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమ్మ సాలయ్య మాట్లాడుతూ, "ప్రేమ వివాహం చేసుకున్న యువతీ యువకులకు గ్రామ పంచాయతీ అండగా ఉంటుంది. ఎవరికీ భయపడకుండా ధైర్యంగా జీవించండి. అని అన్నారు ఉప సర్పంచ్ రాజు మాట్లాడుతూ మీకు ఏదైనా అవసరమైతే మరింత సహకారం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు.అనంతరం చందంపేట ఎస్సై జంటకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్దల్ కొండమల్లెపల్లి కన్వీనర్ మేధరి ప్రసాద్. స్థానిక పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు.

